| Publication: | Sakshi | Edition: | Hyderabad |
|---|---|---|---|
| Published Date: | 01 Aug 2015 | Page No.: | 12 |
| Headline: | Should study with honesty-Jayesh | Display: | 1/1 |

# చిత్తశుద్ధితో చదవాలి : జయేష్



విద్యార్థులకు జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

కలెక్టరేట్: చిత్తశుద్ధితో చదివితే ఉన్నత శిఖారాలను సులభంగా చేరుకోవచ్చని తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. శుక్రవారం కింగ్ కోఠిలోని భారతి విద్యాభవన్‌లో టీసీఎస్ సంస్థ ఏర్పాటు చేసిన 'హైదరాబాద్ ఎడిషన్ ఆఫ్ టీసీఎస్ ఐటీ విజ్–2015' క్విజ్ కాంపిటీషన్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు పారితోషకాలు అందించారు. జంటనగరాల నుంచి సుమారు 400 మంది పాల్గొన్న ఈ క్విజ్ పోటీల్లో ఎస్ఆర్‌నగర్ శ్రీచైతన్యకు చెందిన బి.సిద్దార్థ్ రావు, ఉపమన్యు దత్తులు టైటిల్ గెలుచుకోగా, రన్నర్‌లుగా ఎస్.ప్రియాన్ష్, ఎస్.హహషదీప్‌లు నిలిచారు. టీసీఎస్ హైదరాబాద్ రీజియన్ ఉపాధ్యక్షుడు వి.రాజన్న పాల్గొన్నారు.